


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 139 గురువారం 22-05-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## మావోయిస్టు చీఫ్ ఎన్‌కౌంటర్


### అబూజ్‌మడ్‌లో నేలకొరిగిన నంబాల కేశవరావు

**మరో 26 మంది నక్సల్స్ కూడా.. ఎన్‌కౌంటర్‌లో ప్రధాన కార్యదర్శి మృతి ఇదే తొలిసారి**

**అబూజ్‌మడ్‌లో 72 గంటలపాటు ఆపరేషన్**

**గణపతి తర్వాత మావోయిస్టు పార్టీ చీఫ్ పదవి**

**ఏడేళ్లుగా ఉద్యమానికి కేశవరావు సారథ్యం**





**చర్ల/హనుమకొండమే 21:** 'ఆపరేషన్ కగార్'తో అతలాకుతలమవుతున్న మావోయిస్టు పార్టీకి మరో గట్టి దెబ్బ తగిలింది..! ఇప్పటికే అగ్రనాయకులను పోగొట్టుకుని, క్యాడర్ లొంగుబాట్లతో సతమతమవుతున్న మావోయిస్టు పార్టీ బుధవారం పెద్ద దిక్కును కోల్పోయింది. పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు(71) ఛత్తీస్‌గఢ్ లోని అబూజ్‌మడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జీయన్న పేటకు చెందిన కేశవరావు వరంగల్ ఆర్ఈసీలో ఇంజనీరింగ్ పూర్తిచేశాక.. అజ్ఞాతంలోకి వెళ్లారు. నక్సలిజంపై పోలీసులు జరుపుతున్న ఐదు దశాబ్దాల పోరులో.. ప్రధాన కార్యదర్శి స్థాయి నేత మృతి చెందడం ఇదే తొలిసారి. బుధవారం నాటి ఎన్‌కౌంటర్‌లో మరో 26 మంది నక్సల్స్ చనిపోగా, వారిలో పలువురు అగ్రనాయకులు, కేశవరావు అంగరక్షకులున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. మావోయిస్టు పార్టీ పత్రిక అవామ్-ఇ-జంగ్ చీఫ్ ఎడిటర్ సజ్జా వెంకట నాగేశ్వర్‌రావు కూడా మృతిచెందినట్లు ప్రచారం జరుగుతున్నా.. పోలీసులు నిర్ధారించలేదు.

మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ఓ డీఆర్‌జీ జవాను మృతిచెందగా.. మరో ఐదుగురు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. ఛత్తీస్‌గఢ్ పోలీసుల కథనం ప్రకారం.. మూడంచెల భద్రత ఉండే మావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతోపాటు.. పార్టీ అగ్రనాయకులు, కేంద్ర కమిటీ సభ్యులు, డీవీసీఎం నేతలు అబూజ్‌మడ్ అడవుల్లో సమావేశమైనట్లు ఈ నెల 19న ఇంటెలిజెన్స్ వర్గాలు ఛత్తీస్‌గఢ్ పోలీసులకు ఉప్పందించాయి. దాంతో అదే రోజు తెల్లవారుజామున నారాయణపూర్, బీజాపూర్, దంతేవాడ, కొండగావ్ జిల్లాలకు చెందిన డీఆర్జీ బలగాలు, స్థానిక పోలీసులు కూంబింగ్ చేపట్టారు. "72 గంటల పాటు ఆపరేషన్ కొనసాగింది.

ఈ క్రమంలో బుధవారం ఉదయం బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. మావాళ్లు ఎదురు కాల్పులు జరిపారు. మూడు గంటలపాటు ఇరువైపులా కాల్పులు కొనసాగాయి. మావోయిస్టుల వైపు కాల్పులు నిలిచిపోయిన తర్వాత.. బలగాలు గాలింపును కొనసాగించాయి. 27 మంది మావోయిస్టుల మృతదేహాలు, ఏకే-47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, కార్బైన్ తుపాకులు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాం" అని నారాయణపూర్ పోలీసులు మీడియాకు తెలిపారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు అలియాస్ బీఆర్ దాదా అలియాస్ గంగన్నను గుర్తించామన్నారు. ఈయనకు మరో 10 పేర్లున్నట్లు తెలిపారు. మిగతా వారిలో కేశవరావు అంగరక్షకులు, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ, పీఎల్‌జీఏ నేతలు, సభ్యులు ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. కేశవరావుపై ఛత్తీస్‌గఢ్ పోలీసులు రూ.కోటిన్నర రివార్డు ప్రకటించగా.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రల్లో కూడా రివార్డులున్నట్లు వెల్లడించారు. కాగా.. మృతిచెందిన మిగతా మావోయిస్టుల వివరాలు గురువారానికి తెలిసే అవకాశాలున్నాయి.

## ట్రంప్ ఒత్తిడికి లొంగిన కేంద్రం

**తప్పు కప్పిపుచ్చుకునేందుకే రాహుల్‌పై విమర్శలు..**

**దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్‌గాంధీ**

**రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, మే 21:** పాకిస్థాన్‌తో యుద్ధం విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి ప్రధాని మోదీ సర్కారు లొంగిపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. పాకిస్థాన్ కాలు దువ్వితే శాశ్వత గుణపాఠం చెప్పాలంటూ కాంగ్రెస్ పార్టీ సహా అందరూ అండగా నిలబడ్డా.. వెనకడుగు వేసిన దుస్థితి మోదీ సర్కారుదని అన్నారు. కానీ, 1971లో పాక్‌తో యుద్ధం జరిగినప్పుడు.. అమెరికా అధ్యక్షుడు మధ్యవర్తిత్వం వహిస్తానన్నా నాటి ప్రధాని ఇందిరాగాంధీ తిరస్కరించారని తెలిపారు. "మాపై పెత్తనం చెలాయించాలనుకుంటే మా దేశం సహించబోదని, ఎవరి మధ్యవర్తిత్వమూ మాకు అవసరం లేదని మా దేశాన్ని మేమే రక్షించుకోగలమని విస్పష్టంగా చెప్పిన ఘనత ఇందిరాగాంధీది" అని రేవంత్ అన్నారు. బుధవారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి.. టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో కలిసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. భారతదేశంపై పెత్తనం చెలాయించాలని 1971లో పాకిస్థాన్ యుద్ధం చేస్తే.. ఆ దేశాన్నే చీల్చి.. ఆ దేశ ప్రభుత్వ పెద్దలకు గుణపాఠం చెప్పిన ఘనత ఉక్కు మహిళ ఇందిరాగాంధీది అని కొనియాడారు. ఉగ్రవాదం ముసుగులో దేశ పౌరులపై దాడులను నిర్మూలించడంలో ఇందిరాగాంధీయే మనకు ఆదర్శమన్నారు. పహల్గాం ఘటన తర్వాత మోదీ సర్కారుకు ఖర్గే, రాహుల్‌సహా కాంగ్రెస్ శ్రేణులూ అండగా నిలబడ్డాయని తెలిపారు. అయినా దానిని సద్వినియోగం చేసుకోకుండా దురదృష్టవశాత్తూ కేంద్రం వెనుకడుగు వేసిందన్నారు. పాకిస్థాన్‌తో యుద్ధాన్ని ఆపకుంటే ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తానని తాను బెదిరిస్తే.. భారత ప్రభుత్వం తన ఒత్తిడికి లొంగిందంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించే పరిస్థితి వచ్చిందని రేవంత్ అన్నారు.

## రాహుల్ సోనియాకు 142 కోట్ల లబ్ధి

**నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్‌లో వారికి అనుచిత ప్రయోజనం**

**ప్రజల విరాళాలను ప్రైవేటు ఆస్తిగా మార్చేందుకే 'యంగ్ ఇండియా'**

**అది మోసపూరిత సంస్థ .. ఢిల్లీ కోర్టులో ఈడీ**



న్యూఢిల్లీ, మే 21: నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ రూ.142 కోట్ల అనుచిత ప్రయోజనం పొందారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలిపింది. కాంగ్రెసకు పార్టీకి ప్రజలిచ్చిన విరాళాలను ప్రైవేటు ఆస్తులుగా మలచుకునేందుకే 'యంగ్ ఇండియా' కంపెనీని ఏర్పాటు చేశారని.. నిజానికి అదో మోసపూరిత కంపెనీ అని పేర్కొంది. బుధవారం ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గోగ్నే ఎదుట ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురించే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్), దానికున్న రూ.2 వేల కోట్ల ఆస్తులపై నియంత్రణ కోసం 2010లో యంగ్ ఇండియన్ కంపెనీని ఏర్పాటు చేశారని తెలిపారు. 2023 నవంబరులో దాని ఆస్తులు జప్తు చేశామని.. అప్పటివరకు.. అంటే 13 ఏళ్లపాటు ఆయా ఆస్తులను అనుభవించారని.. అద్దెల కింద రూ.142 కోట్ల ఆదాయం అక్రమంగా పొందారని పేర్కొన్నారు. కేసు డాక్యుమెంట్లు 5 వేల పేజీలు ఉన్నాయని.. తమ స్పందన తెలియజేసేందుకు సమయమివ్వాలని రాహుల్, సోనియా తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోరారు. దీంతో కోర్టు విచారణను జూలైకి వాయిదావేసింది. జూలై 2 నుంచి 8 వరకు రోజువారీ విచారణ జరుపుతామని వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్/ఏజేఎల్ ఆస్తులకు సంబంధించి బీజేపీ సీనియర్ నేత సుబ్రమణ్యంస్వామి ప్రైవేటు ఫిర్యాదు చేశారు. ఢిల్లీ కోర్టు 2014లో దానిని పరిగణనలోకి తీసుకుంది. దాని ఆధారంగా 2021లో ఈడీ కేసు నమోదుచేసింది. సోనియా, రాహుల్, శామ్ పిట్రోడా, సుమన్ దూబే, యంగ్ ఇండియన్, ఇంకో రెండు అనుబంధ సంస్థలను నిందితులుగా చేర్చింది. గత నెల 9న చార్జిషీటు కూడా దాఖలు చేసింది. ఏజేఎల్ స్వాధీనంలో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తన పదవిని సోనియాదుర్వినియోగం చేశారని ఈడీ వర్గాలు తెలిపాయి. 'యంగ్ ఇండియన్, ఏజేఎల్ పరిపాలన, ఆర్థిక వ్యవహారాల అధికారాన్ని మోతీలాల్ వోరాకు అప్పగించామని.. అన్నీ ఆయనే చూసుకున్నారని సోనియా, రాహుల్ విచారణలో చెప్పారు. సోనియా అధికార దుర్వినియోగానికి పాల్పడగా.. రాహుల్ ఏజేఎల్ వాటాదారులను, ఏఐసీసీ దాతలను మోసగించారు. రూ.988 కోట్ల అక్రమంలోఆయన క్రియాశీల పాత్ర పోషించారు' అని వెల్లడించాయి.

## మరో 4 రోజులు వానలు

### నేడు 8 జిల్లాలకు ఎల్లో అలర్ట్

**- అరేబియా సముద్రంలో అల్పపీడనం - వాయుగుండంగా మారే అవకాశం**

**- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

**- వర్షాలపై ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్**



**హైదరాబాద్, మే 21:** రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వానలు పడుతున్నాయి. బుధవారం పలుచోట్ల ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు నమోదయ్యాయి. కొన్ని పట్టణాల్లో కాలనీలు నీట మునిగాయి. రోడ్లు జలమయం అయ్యాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది. ఈదురుగాలుల ధాటికి చెట్లు కూలిపడ్డాయి. ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. మరోవైపు అరేబియా సముద్రంలో గురువారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అది ఉత్తర దిక్కులో కదులుతూ క్రమేపీ బలపడి వాయుగుండంగా మారుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ప్రభావంతో మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వానలు పడతాయని వెల్లడించింది. గురువారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 40-50 కి.మీ.వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మిగతా అన్ని జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయని వెల్లడించింది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు రాష్ట్రంలోని 612 మండలాలకుగాను 306 మండలాల్లో వర్షం కురిసినట్టు వాతావరణ కేంద్రం తెలిపింది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌లో 8.6, నిజామాబాద్ జిల్లా ధర్పల్లిలో 7.6, కామారెడ్డి జిల్లా రామారెడ్డిలో 7.2, బాన్సువాడలో 6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మరోవైపు బుధవారం కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత కనిపించింది. నల్గొండ జిల్లా దేవరకొండలో అత్యధికంగా 43.6, నిర్మల్ జిల్లా పెంబిలో 41.1, ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టీలో 40.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాతావరణం అనుకూలంగా ఉండటంతో.. నైరుతి రుతుపవనాలు వేగంగా పురోగమిస్తున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా బుధవారం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. అనుముల మండలంలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. నార్కట్‌పల్లిలో గాలివాన ధాటికి ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె కూలిపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కోదాడ, హుజూర్‌నగర్‌లోని పలు ఇళ్లలో విద్యుత్ పరికరాలు కాలిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం భారీ వర్షం కురిసింది. లోతట్టు కాలనీలు, రహదారులు జలమయం అయ్యాయి. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆ కాలనీలను సందర్శించారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి, ఏటూరు నాగారం, వెంకటాపురం మండలాల్లో భారీ వర్షం పడింది. గాలి దుమారానికి మేడారం- తాడ్వాయి రోడ్డులో చెట్టు విరిగిపడింది. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలో భారీ వర్షంతో ప్యాలవరం వాగు పొంగిపొర్లింది. నారాయణఖేడ్ మండలంలో ఈదురుగాలి దాటికి పలు ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని పలు ఇళ్ల పైకప్పులు కూలిపడ్డాయి. నిజామాబాద్ జిల్లా నవీపేట, మోపాల్ మండలాల్లో చెట్లు విరిగిపడ్డాయి. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో బొబ్బిలి వాగు ఉప్పొంగింది.

## కీలక దశకు మిస్‌వరల్డ్ పోటీలు

**టాప్ 24ను ప్రకటించిన నిర్వాహకులు.. జాబితాలో మిస్ ఇండియా నందినీ గుప్తా**

**రేపు ఖరారు కానున్న టాప్-10 జాబితా.. అందరి దృష్టి నందిని పైనే**

**హైదరాబాద్, మే 21:** తెలంగాణ ఆతిథ్యమిస్తున్న మిస్ వరల్డ్-2025 పోటీలు రసవత్తరంగా మారుతున్నాయి. పోటీలో పాల్గొంటున్న మొత్తం 108 దేశాల సుందరీమణుల నుంచి టాప్-24 జాబితాను మిస్‌వరల్డ్ నిర్వాహక సంస్థ బుధవారం ప్రకటించింది. ఇందులో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న నందినీ గుప్తా సహా.. నాలుగు ఖండాల నుంచి 24 మంది అందగత్తెలు ఉన్నారు. వీరిలో యూర్‌పలోని పోలండ్, మాల్టా, ఇటలీ, ఎస్తోనియా, జర్మనీ, నెదర్లాండ్స్, వేల్స్, చెక్ రిపబ్లిక్, ఐర్లాండ్ దేశాలకు చెందిన 9 మంది ఉన్నారు. ఇక అమెరికా-కరేబియన్ ఖండం నుంచి అమెరికా, బ్రెజిల్, జమైకా, అర్జెంటినా, కేమెన్ ఐలాండ్స్, ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన ఆరుగురు ఎంపికయ్యారు.

కాగా, ఆసియా-ఓసియానా ఖండం నుంచి భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్ దేశాలకు చెందినవారు. ఆఫ్రికా నుంచి నైజీరియా, ఇథియోపియా, కామెరూన్, కెన్యా దేశాల సుందరీమణులు ఉన్నారు. కాగా మిస్‌వరల్డ్ పోటీదారులు 'బ్యూటీ విత్ పర్పస్' పేరుతో తమ సేవా కార్యక్రమాలను వివరించే 'హెడ్ 2 హెడ్' పోటీలు మంగళవారం ప్రారంభమై.. బుధవారం ముగిశాయి. రెండు రోజుల్లో మొత్తం 108 మంది ఈ పోటీలో పాల్గొన్న అనంతరం టాప్-24 జాబితాను ప్రకటించారు. ఈ నెల 10న ప్రారంభమైనప్పటి నుంచి బుధవారం వరకు వివిధ దశల్లో పోటీలు నిర్వహించినట్లు మిస్ వరల్డ్ నిర్వాహకులు తెలిపారు.



# అకాల వర్షాలతో ఆగమవుతున్న అన్నదాతలు

## తడిసిన ప్రతి గింజను కొనాల్సిందే - ప్రభుత్వ వైఫల్యం వల్లనే రైతులకు ఘోష పడుతున్నారు

**తొలి సమయం తొర్రూరు మే 21**



తొర్రూరు మండలం పలు గ్రామాలలో కాంట పెట్టి 10 రోజులు గడుస్తున్నా, అధికారులు కొనుగోలు కేంద్రం నుండి ధాన్యం తరలించకపోవడంతో వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం బస్తాలురాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలు చెరువులను తలపిస్తుండడంతోఆందోళన చెందు తున్న రైతులు వర్షాకాలం సీజన్ దగ్గర పడుతుండడంతో రైతన్నల ఆందోళన ఉన్నదాన్ని అమ్ముడుపోలే ఇక రైతులు మళ్లీ వ్యవసాయానికి వెళ్ళేది ఎప్పుడు బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న అధికారులు నేటి వరకు కూడా పూర్తిగా కాంటాలు కావాల్సిందే కానీ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల సరైన సమయానికి గన్ని సంచులు రాక లారీలు రాక రైతులు హరిగోశ పడుతున్నారు ఇప్పటికైనా అధికార యంత్రాంగం తడిసిన ప్రతి గింజను కాంటా పెట్టి,ధాన్యం బస్తాలను తడిసిన కానీ అదే విధంగా తీసుకువెళ్లాలని రైతన్నల ఆందోళన చేస్తున్నారు రైతులు మూడు నెలలు రాత్రి అనక పగలనకా పండించిన పంటను వర్షపు నీటిలో ఆగామాగం అయిన పరిస్థితులు ఇక రైతులను ఆదుకునేది ఎప్పుడు అధికారులు ఇకనైనా మేలుకొని రైతులకు అండగా నిలవాల్సిందిగా కోరుచున్నారు

## ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు

### నిర్వహించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**తొలి సమయం రాయపర్తి మే 21**

భారత దేశ ఐటీ రంగానికి ఆధ్యులు, భారతరత్న,దివంగత ప్రధాని స్వర్గీయ "రాజీవ్ గాంధీ" గారి ???? వ వర్ధంతి సందర్భంగా. మహనీయుడీ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించీ ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించిన కార్యక్రమం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అందరూ స్వర్గీయ రాజీవ్ గాంధీ కి నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు రాజీవ్ గాంధీ అని మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు,భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, ఆయన పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులు,దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని చెప్పారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని,తలిపారు..

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**తొలి సమయం పెద్ద వంగర మే 21**

పెద్దవంగర మండల బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు శ్రీరాం .సుధీర్ సోదరుడు శ్రీరాం. ప్రవీణ్ ప్రమాదవశాత్తు మరణించారు.

విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు వారి ఇంటికి వెల్లి జరిగిన ప్రమాదం గురించి వారి భార్య ను కుటుంబ సభ్యులను వివరాలు తెలుసుకుని, శ్రద్ధాంజలి ఘటించి చిత్ర పటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డల వివాహాలకి పుస్తె మట్టెలు అందజేత

### వాస్విక్ ఫౌండేషన్ వారి వితరణ



**బచ్చన్నపేట మే 21 తొలి సమయం న్యూస్**

బచన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందినతుడుము సంతోష, శ్రీ.శే ఐలయ్య గార్ల కుమార్తె సుకన్య వివాహానికి మరియు బచన్నపేట మండలం బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చెప్యాల యాధలక్ష్మి శ్రీ.శే కనకయ్య కూతురు ప్రియాంక వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్,వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలు పుస్తె మట్టెలను మరియు 5000 రూపాయల నగదు మల్లవరం సుష్మిత వెంకటేశ్వర్లు రెడ్డి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ఈ పేదింటి కూతురి వివాహానికి వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ వారికి పుస్తె మట్టలను కానుకగా బచ్చన్నపేట మండలంలోని వారి ఇంటి వద్దకు వెళ్ళి కుటుంబ సభ్యుల సమక్షంలో కానుకగా ఇవ్వడం జరిగింది.అనంతరం వారి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేస్తూ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు . కార్యక్రమంలో ఆముదాల భూపాల్ రెడ్డి,నూకల నర్సిరెడ్డి, నూకల రమేష్ రెడ్డి, గొట్టే చంద్రమౌళి,కక్కెర్ల ఉపేందర్, సూర్య భాయ్,పిల్లి ఆంజనేయులు, బాలరాజు గౌడ్, సాగర్,గాలి తిరుపతి,సందీప్,నర్సింగ రావు, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు

### పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం పాలకుర్తి మే 21**

పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో భారత మాజీ ప్రధాని, యువ భారత్ శిల్పి శ్రీ రాజీవ్ గాంధీ వర్దంతిని పురస్కరించుకుని, ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.రాజీవ్ గాంధీ భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు. 21వ శతాబ్దం భారతానికి తగిన సాంకేతికత, ఐటీ విప్లవం, యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి. గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో ఆయన దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి..ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది..ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు రాజీవ్ గాంధీ జీవితం, స్వప్నాలు, దేశాభివృద్ధికి చేసిన సేవలపై ప్రసంగించారు..

## భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు

**బచ్చన్నపేట మే 21 తొలి సమయం న్యూస్**



బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ( NBR ) ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది అనంతరం రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారుఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మట్టి బాల రాజు,నీల రమేష్,మహిపాల్ రెడ్డి, మ్యాకల ఉపేందర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు దాచేపల్లి నర్సింగ్ రావు,ఎస్టీ సెల్ అధ్యక్షులు కురాకుల రవి, సీనియర్ నాయకులు పందిపల్లి ఎల్లా రెడ్డి,నర్సిరెడ్డి, కొడవటూర్ ఆలయ కమిటీ డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి,రామకృష్ణ, పెనిమెల్లి వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బోధసు స్వామి,సత్తయ్య,వెంకటేష్,ఇందిరమ్మ కమిటీ మెంబర్లు అవధూత శ్రీనివాస్, దేవరకొండ రమేష్,వెంకట్ రెడ్డి,చిమ్ముల సుధాకర్ రెడ్డి,శ్రీశైలం,పొన్నం కరుణాకర్, మ్యాకల రమేష్,ఎస్టీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ కూరాకుల సుభాష్,యువ నాయకులు అఖిల్ మాల,నిడిగొండ శివ, లింగాల రాజేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

**తొలి సమయం వరంగల్ మే 21**



బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యాధి కారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను సందర్శించి అవుట్ పేషంట్ రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను,స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఏపీవో రాజిరెడ్డి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకముగా మెలగాలి

### -జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**అధునాతన సౌకర్యాలతో పునరుద్ధరించి న తొర్రూరు పోలీస్ స్టేషన్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ**



**తొలి సమయం తొర్రూరు మే 21**

ఫిర్యాదుదరుల పట్ల మర్యాద పూర్వకము గా మెలగాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం తొర్రూరు ఆధునిక సాంకేతిక తో పునరుద్ధరించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఫిర్యాదుదరుల పట్ల మర్యాదపూర్వకము గా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రుర్ సీఐ టి గణేష్, తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ పెద్దవంగర ఎస్.ఐ క్రాంతి కిరణ్, దంతాలపల్లి ఎస్. ఐ రాజు, అధికారులతో పాటు తొర్రూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్థానిక వ్యాపారస్తులు ప్రజలు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

### స్నేహానికి గుర్తు గా 23000 ఆర్థిక సహాయం



**తొలి సమయం రాయపర్తి మే 21**

రాయపర్తి మండలంలోని మహబూబ్నగర్ గ్రామానికి చెందిన బీరెల్లి మహేందర్ అకస్మతుగా మరణించగా అతనితో చదువుకున్న బాల్య మిత్రులందరూ కలిసి 23000/ఆర్థిక సహాయం అందించారు అదేవిధంగా ఎనగందుల వనజ గతంలో మరణించగా వారి కుటుంబానికి 22000/సహాయాన్ని అందించారు. అదేవిధంగా స్నేహితులందరం మీ కుటుంబాలకు అండగా ఉంటామని,పిల్లల చదువులకు మున్ముందు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంట రమేష్,రాజు, శ్రీకాంత్,అశోక్, సంతోష్, ప్రవీణ్, మధు, రజాక్,సారయ్య, బాబు, షబ్బీర్,తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కీట్లను

**బచ్చన్నపేట మే 21 తొలి సమయం న్యూస్**



బచ్చన్నపేట మండలంలోని గ్రామాలలో బచ్చన్నపేట కొన్నె,ఇటిక్యాలపల్లి, సల్వాపూర్ ,నాగిరెడ్డిపల్లి ,రామచంద్రపురం, బసిరెడ్డిపల్లి ,కేశరెడ్డిపల్లి ,బండనాగారం ,కట్కూర్ కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను అందజేయడం జరిగింది. వారితోపాటు జూనియర్ అసిస్టెంట్ ఇర్ల కుమారస్వామి, వి. శేఖర్, గడ్డం సురేష్, ట్రేనర్స్ వడ్లకొండ వెంకటేష్, %ఖస్త్రనొ% .బొమ్మెన రాజయ్య, మండల అధ్యక్షులు యాదండ్ల పరంధామ, పంచరాజు సెక్రటరీ భరత్, బైరగోని బలరాములు,టి సి ఎస్ అధ్యక్ష కార్యదర్శలు గూడెపు తిరుపతి,కక్కర్ల రాజు బత్తిని యాదగిరి బత్తిని రవి ,రమేష్ యాదన్ల శ్రీనివాసు, తీగల దయాకర్, నేరెళ్ల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు..

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

**తొలి సమయం పాలకుర్తి మే 21**





దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లకుంట తండా గ్రామంలో ఇటీవల మరణించిన బానోత్ వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు..కామారెడ్డి గూడె%శీ% గ్రామ%శీ%లో మోలుగురి.శ్యామ్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు..పెద్దమదూర్ గ్రామంలోకన్నా యాదగిరి సతీమణి కన్నా విమల ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు..ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, %చీంబఊ% నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# రామన్నగూడెంలో రూ.80 లక్షలతో సీసీ రోడ్లు- డ్రైనేజీలకు శంకుస్థాపన

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం కొడకండ్ల మే 21**

కోడకండ్ల మండలంలోని రామన్నగూడెం గ్రామ అభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది. గ్రామంలో సుమారు రూ. 80 లక్షల వ్యయంతో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+టూ%) నిధుల ద్వారా నిర్మించనున్న సీసీ రోడ్లు మరియు సీసీ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రవ ుంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతగా నిలుస్తోందని చెప్పారు. గ్రామాల్లో రవాణా సౌలభ్యం, శుభ్రత, మురుగునీటి నిర్వహణ వంటి అంశాల్లో మెరుగుదల రావడానికి ఈ పనులు ఎంతో కీలకమని వివరించారు. ఈ రహదారులు పూర్తయితే ప్రజలకు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయి. పారిశుద్ధ్య సమస్యలు తగ్గుతాయి, అని పేర్కొన్నారు..పనులు నాణ్యంగా,పారదర్శకంగాపూర్తయ్యేలా ధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, ప్రతి గ్రామానికి అవసరమైన వసతులు కల్పించడమే నా ప్రధాన లక్ష్యం. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యం. మీరు చూపుతున్న సహకారమే నాకు శక్తి, అని తెలిపారు. .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, సీనియర్ నాయకు, గ్రామ పెద్దలు, అధికారులు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేస్తూ, అభివృద్ధి పట్ల తాము ఆనందంగా ఉన్నామని తెలిపారు..

# బచ్చన్నపేటలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**బచ్చన్నపేట మే 21 ప్రజా అక్షరం ప్రతినిధి**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యానాథ్ బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ గారి 34 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు, బాలింతలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు. విప్లవాత్మకమైన కంప్యూటర్ యుగానికి కంప్యూటర్ యుగానికి నాంది పలికిన మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ తన కుటుంబ నేపధ్యమే భారతదేశానికి ఆదర్శమని అన్నారు. వారి కుటుంబం నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీ కూడా భారత దేశ ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకు వచ్చిన మహనీయుల కుటుంబమని అన్నారు. ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిని, యువకులకు కంప్యూటర్ యుగానికి భవిష్యత్తు ఉందని ఆనాడే గుర్తించిన రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యానాథ్, కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి లునల్లగో నిపుష్పబాలకిషన్ , ఎండి మసూద్ ,మాజీ సర్పంచులు గిద్దల రమేష్, పిన్నింటి బాపురెడ్డి ,జిల్లా ఓ బి సి వైస్ ప్రెసిడెంట్



చెరుకూరి శ్రీనివాస్, బచ్చన్నపేట గ్రామ ఉపాధ్యక్షుడు గంధ మల్ల క్రిష్టయ్య సీనియర్ నాయకులు దిడ్డిగ రమేష్ .అమృత రెడ్డి. గుర్రపు బాలరాజు. పంది పల్లి నర్సిరెడ్డి, గార్లపాటి మహిపాల్ రెడ్డి, సద్ది నర్సిరెడ్డి, కళ్లెం రమేష్, కోక్కలకొండ బాబు, పెద్దటి శ్రీనివాస్, బొమ్మెన రాజయ్య, తమ్ముడి మహేందర్, ఎర్రోళ్ల రాజు, సందేల రాము, కంటెం కరుణాకర్, మచ్చ సుధాకర్, ఆరే మోహన్ ,ఎండి జహంగీర్, అందె సంజయ్, కొయ్యడ శీను, ఎల్లారెడ్డి, బోడ పట్ల ఐలయ్య, బడే కోల్ శ్రీనివాస్ రెడ్డి, నర్మెట ఆంజనేయులు, నిమ్మ కరుణాకర్ రెడ్డి కర్రే లక్ష్మయ్య ,ఎండి షాబుద్దీన్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో రాజీవ్ గాంధీ పాత్ర కీలకం

### ఐవైసి అధ్యక్షులు చీకటి కార్తీక్ - మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా

### మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి - చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**తొలిసమయం, కొత్తగూడెం మే 21 :**

దేశ భవిష్యత్తు కోసం స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు నేటి అభివృద్ధికి ఎంతో కీలకమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ కి నివాళులర్పించిన అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత దేశానికి ఎనలేని సేవలు చేసిన గొప్ప నాయకులని, బ్యాంకులను జాతీయం చేయించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కిందన్నారు. దేశంలో ఐటి రంగాన్ని ప్రవేశపెట్టింది రాజీవ్‌గాంధీ నని, పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌గాంధీ దే అని అన్నారు. ఎంతో దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్థిక వ్యవస్థ సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయితీలు, పంచా యతీ రాజ్ వ్యవస్థ పటిష్ఠత వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారనీ, 21వ శతాబ్దిలో దేశాన్ని నూతన పథంలో నడిపించేలా దిశానిర్దేశం చేశారన్నారు. యువతరంలో శక్తిమంతమైన మార్పును ఆకాక్షించి కంప్యూటర్ యుగానికి నాంది పలకడంతో ఇప్పుడు దేశం ప్రగతి దిశలో పయనిస్తోందనీ ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాజీవ్‌గాంధీ ఆశయాలు కొనసాగిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్తల శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రైల్వే బోర్డు సభ్యులు వై





శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెద్దబాబు, బాల పాసి, హైమావతి, , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీలు కసనబోయిన రామ్మూర్తి, తాటి పవన్, గులాం మతిన్, పల్లి ప్రణయ్, మండల అధ్యక్షులు వాంకుడోత్ శ్రీకాంత్, అంతడుపుల శివకుమార్, జల్లారపు ఈశ్వర్, మండల ఉపాధ్యక్షులు మాలోత్ శివ, జీడి మహేష్, సాయి ప్రకాష్, ప్రదీప్, టిల్లు, సతీష్, పండు, మాతశిశు ఆసుపత్రి సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేతో ముడిపడి ఉన్న డ్రైనేజీ వాటర్ సమస్యను పరిష్కరించిన 47 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు



**తొలి సమయం వరంగల్ మే 21**

ఈరోజు 47 వ డివిజన్ పరిధిలోని బూడిది గడ్డ, బాపూజీ నగర్ ఏరియాలో నిన్న ఈరోజు కురిసిన వర్షపు నీటి వల్ల డ్రైనేజీ వాటర్ నిండిపోయి ఇండ్లలోకి వస్తున్న డ్రైనేజీ వర్షం నీళ్ల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని 47 డివిజన్ కాంగ్రెస్ నాయకులు మన ప్రియతమ నాయకుడు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది వెంటనే శాసనసభ్యులు గారు సమస్యపై స్పందించి వెంటనే నగర కమిషనర్ తో మాట్లాడారు %+ఔవీజ% కమిషనర్ అది రైల్వే ఆధీనంలో ఉంది కనుక రైల్వే వారితో మాట్లాడుతూ శాసనసభ్యుల సూచన మేరకు మరియు ప్రజల శ్రేయస్సు దృష్ట అక్కడ డ్రైనేజీ వాటర్ సమస్య సామరస్యానికి మీరు మాకు క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వండి అని అన్నారు. ఇదే విషయంపై రైల్వే అధికారులు మరియు మున్సిపాలిటీ అధికారులు 47వ డివిజన్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి డ్రైనేజీ కల్వర్టు సమస్యలను పరిశీలించడం జరిగింది. అనంతరం రైల్వే అధికారులు నో అబ్జెక్షన్ లెటర్ ఇస్తానని త్వరలోనే పనులు స్టార్ట్ చేసుకోమని రైల్వే అధికారులు మున్సిపాలిటీ వారికి కాంగ్రెస్ నాయకులకు చెప్పడం జరిగింది కార్యక్రమంలో 47 డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్ కాంగ్రెస్ నాయకుడు మైసరపు సిరిల్ లారెన్స్ ఇప్ప శ్రీకాంత్ దొంగల కుమార్ పోగుల శ్రీనివాస్ మాతంగి స్వామి శరత్ తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ పలు వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ననపునేని నరేందర్

**తొలి సమయం వరంగల్ మే 21**

ఈ రోజు సాయి ఫంక్షన్ హాల్ లో శ్రీ తోట శ్రీనివాస్ కుమార్తె మరియు ఆకుతోట కన్వెన్షన్ హాల్లో శ్రీ బండి కోటేశ్వరరావు కుమార్తె మరియు కిల వరంగల్ లోని దీపు ఫంక్షన్ హాల్లో శ్రీ మేకల రేణుక కుమర్తె పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను మీ వివాహ జీవితం సంతోష కరంగా, శాంతిమయంగా, ప్రేమతో నిండిపో వాలని మనసారా కోరుకుంటున్నాను ఆశీర్వదించిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నాపునేని నరేందర్ మరియు ఈ కార్యక్రమంలో 35 డివిజన్ ప్రెసిడెంట్ కనుగంటి స్వామి మరియు 35డివిజన్ ఇంచార్జ్ నగేష్ మరియు మాజీ కూడా డైరెక్టర్ మోడం ప్రవీణ్ మరియు మాజీ ప్రజా ప్రతినిధులు స్థానికలు మరియు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఉనికిచర్ల గ్రామానికి పట్టణ రూపు తీసుకువస్తా

### జాతీయ రహదారి నుండి ఉనికిచర్ల వరకు నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు

### 1కోటి 05లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి సమయం వరంగల్ మే 21**

అతి త్వరలోనే ఉనికిచర్ల గ్రామానికి పట్టణ రూపు రేఖలు తీసుకువస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు.గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ పరిధిలోని ఉనికిచర్ల గ్రామంలో 1కోటి 05లక్షల రూపాయలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు, వరద కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలోనే ఉనికిచర్ల గ్రామ అభివృద్ధికి కూడా ద్వారా 3కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత స్వయంగా గ్రామానికి వచ్చి క్షేత్రస్థాయిలో గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలు తెలుసుకున్నానని, అందులో భాగంగానే నేడు 1కోటి 05లక్షల రూపాయలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు, వరద కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ఈ పనులను జులై 15లోగ పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. జాతీయ రహదారి నుండి ఉనికిచర్ల వరకు నాలుగు లైన్ల రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏడాది లోగ ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఉనికిచర్ల నుండి రాపాకపల్లి రోడ్డుకు 41లక్షలు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాని అన్నారు. గ్రామంలో స్మశాన వాటికకు ప్రహరీ గోడ, వ్యవసాయ భూములకు రోడ్డు ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అతి త్వరలో మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే మహిళా కమ్యూనిటీ భవనం కావాలని అడిగారు అది గ్రామస్తుల నిర్ణయం మేరకు నిర్మిస్తానని వెల్లడించారు. ఉనికిచర్ల గ్రామానికి 24ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, అతి త్వరలో మరో 24ఇల్లు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం ముందుకు రావాలని, గ్రామస్తులందరూ కలిసి వస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధికా రెడ్డి, గ్రేటర్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈఈ సంతోష్, స్థానిక నాయకులు, బల్దియా అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో పశువులకు పోషక విలువలు అందించే అవకాశం



**తొలి సమయం వరంగల్ మే 21**

తక్కువ ఖర్చుతో పశువులకు పోషక విలువలు అందించే ప్రత్యామ్నాయ దాణాగా అజొల్లా సాగును చేపట్టి పాల ఉత్పత్తి పెంచేందుకు గాను కృత్రిమ తొట్టి ఫామ్‌లో అజొల్లా మొక్కలు పెంచడం ద్వారా పాల ఉత్పాదక శక్తిని పెంపొందించి అధిక లాభాలు పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. బుధవారం ఆత్మకూరు మండలం గుడెప్పాడు గ్రామంలో రత్నాకర్ రెడ్డి అనే రైతు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో చేపట్టిన అజొల్లా ఫామ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికంగా పోషకాలు, మాంసకృత్తులు కలిగిన అజొల్లా మొక్కలు పెంచడం ద్వారా రైతులు ఇతర పోషక ఆహారాన్ని పశువులకు అందించాల్సిన అవసరం లేకుండా అజొల్లానీ పశువుల దాణాతో కలిపి అందించడం ద్వారా పాల ఉత్పత్తిలో 15 నుంచి 20 శాతం వృద్ధి కనిపిస్తుందని, అజొల్లా మొక్కలలో మాంసకృత్తులు అధికంగా ఉండడం చేత పశువుల శరీరానికి అవసరమయిన అమినో ఆమ్లాలు విటమిన్ ఏ, విటమిన్ బి, కాల్షియం, పొటాషియం తగుపాళ్లల్లో ఉండడం చేత తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సమకూర్చుకోవడం జరుగుతుందని, అదేవిధంగా పశువుల ఆరోగ్యం పెంచి పశువుల జీవిత కాలాన్ని పొడిగిస్తుందని కలెక్టర్ తెలిపారు. అజోల్లా మొక్కలు 10 నుండి 15 కిలోల భూసారంగల మట్టిని జల్లెడ పట్టి రెండు కిలోల పేడ 30 గ్రాముల సూపర్ పాస్ఫేట్ గుజ్జుగా తయారుచేసి గోతులలో వేసి మొక్కలు పెంచడం ద్వారా 10 నుండి 15 రోజులు తర్వాత 500 గ్రాముల చొప్పున అజొల్లా మొక్కలు ఉత్పత్తి చేసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. తగినంత సూర్యకాంతి లభించే చెట్ల నీడలో అజొల్లా మొక్కలు ఉత్పత్తిని చేపట్టాలని ఆమె తెలిపారు. పశువులకు అధిక పోషకాలు ఇచ్చే అజొల్లా మొక్కల పెంపకాన్ని రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు అనంతరం రైతు పశువులకు ఏర్పాటుచేసిన షెడ్యూలు పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఇంచార్జి అదనపు కలెక్టర్ మేన శ్రీను, ఏపిఓ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొక్యూర్మెంట్ సెంటర్లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**తొలి సమయం వరంగల్ మే 21**

ఖిలా వరంగల్ మండలంలోని తిమ్మాపూర్ నక్కలపల్లి రోడ్డు లోని పద్మావతి ఇండస్ట్రీ మరియు మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్, పర్వతగిరి మండలం కొంకపాక, చౌటపల్లి, జమాల్పూర్ గ్రామాల్లోని పాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లనుండి వచ్చిన ధాన్యాన్ని లారీ ట్రాన్స్ పోర్ట్ ల ద్వారా త్వరగా దిగుమతి చేయాలని మిల్లర్లకు ఆదేశించారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా, టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని,తడిసిన ధాన్యాన్ని వెంటనే ఎండబెట్టి తడి ఆరిన ధాన్యాన్ని మిల్లు లకు చేర్చేందుకు ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఓ నీరజ,ి ఎంసివిల్ సప్లై అధికారి సంధ్యారాణి మిల్లర్ యజమాన్యం సంబంధిత పిపి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లదుర్గం రాములుకు విప్లవ జోహార్లు

**-సిపిఎం**



**తొలిసమయం, ఇల్లందు.మే, 21.**

సిపిఎం పార్టీ ఇల్లందు మాజీ పట్టణ కార్యదర్శి, కార్మిక ఉద్యమ నేత పార్టీ ఉద్యమ విస్తరణకు ఎనలేని కృషి చేసిన అల్లదుర్గం రాములు ద్వితీయ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించడం జరిగింది. వారి చిత్ర పటానికి సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, సీనియర్ నాయకులు రాజమౌళి పూల మాల వేసి విప్లవ జోహార్లు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు మాట్లాడుతూ అల్లదుర్గం రాములు సింగరేణి ఉద్యోగిగా అటు కార్మిక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహిస్తూ పార్టీని నిర్మించడం లోను కృషి చేసారని, పార్టీ, ప్రజా సంఘాల పిలుపులను జయప్రదం చేయడం కోసం రాములుతో పాటు తన సతీమణి కూడా అనేక కీలక భాద్యతలు వహించ్చారని అన్నారు. వారి ఆశయ సాధనకు పార్టీ సభ్యులు అందరు కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు,మాదారపు వెంకటేశ్వర్లు,పద్మ, రాజమౌళి, మహమూడ్, సర్యనారాయణ కోరి, లక్ష్మణ్, వజ్జా సురేష్ లు

## భర్తను కోల్పోయి, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ఫెన్సన్షన్స్ మంజూరు చెయ్యాలి

**మాజీ బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ సామల మాధవి.**

**తొలిసమయం, ఇల్లందు.మే, 21.**



మాజీ కౌన్సిలర్ గాని చైర్మన్గా గాని తెలంగాణ గవర్నమెంట్ గతంలో పెన్షన్స్ ఇచ్చింది ఇప్పుడు ఒక సంవత్సర నర కాలంలోఅవుతుంది కొత్తవారికి వితంతువులకు పింఛను ఈ రెండు సంవత్సరాల కాలంలో భర్తలు చనిపోయిన వారు ఎంతమంది ఉన్నారు వారికి కూడా పెన్షన్స్ కొత్తగా ఇవ్వాలి తప్పకుండా ఎందుకంటే వారి భర్తను పోగొట్టుకొని ఆర్థిక ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు దయచేసి అందరూ కూడా కౌన్సిలర్ అన్న లు మరియు మహిళా అక్కలు ఒక్కసారి ఆలోచించుకొని సీఎం రేవంత్ రెడ్డి మరియు భట్టి విక్రమార్కగారికి మితిపత్రం ఇవ్వవలసిందిగా మన అందరి తరపున మన పెద్దలు గౌరవనీయులు కె యల్ ఎన్ ప్రసాద్ అన్న గారిని వేడుకుంటున్నాను 7 %ష్ట్ర% వార్డ్ మాజీ బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ సామల మాధవి రవితేజ ఎల్లందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

## మండల సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధితో

## ఆర్థికాభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అభిప్రాయపడ్డారు



**తొలి సమయం వరంగల్ మే 21**

బుధవారం ఆత్మకూరు మండలం కేంద్రం లోని స్వర్ణ భారతి మండల సమైక్య ద్వారా పాఠశాలలకు యూనిఫాం అందించే యూనిఫామ్ తయారీ చేయు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సమైఖ్య సంఘాల మహిళలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తి ద్వారా రోజుకు ఎనిమిది గంటలు పని దినములలో 24 పాఠశాలలకు చెందిన యూనిఫాంలు తయారుచే యడాన్నిఆమెఅభినందించారు. ఠశాలలు తెరిచేనాటికి యూనిఫామ్‌లు తయారు చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలను గ్రూపుల వారిగా ఏర్పడి సమైక్యంగా ఏ పని చేపట్టినప్పటికీ విజయం సాధించడం తధ్యమని ఆమె అన్నారు. యూనిఫామ్ తయారు చేయడంలో మరింత వేగం పెంచి సకాలంలో దుస్తులు అందించే విధంగా మహిళలు కృషి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం స్వర్ణ భారతి మండల సమైక్య కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఇక్కడ శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశం కల్పించేలా సంబంధిత కంపెనీలతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. హనుమకొండ జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కంపెనీలో అవకాశం రాని మహిళలు నిరుత్సాహ పడవద్దు మండల సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం శక్తితో ఉపాధి పొందవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు.డిఆర్డిఓ మేనశ్రీను మాట్లాడుతూ మెగా టెక్స్టైల్ పార్కులో శిక్షణ పూర్తి అనంతరం ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు గాను శిక్షణ కాలములో పూర్తి నైపుణ్యం పొందే విధంగా మహిళలు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఉద్యోగ అవకాశాలు రానివారు నిరుత్సాహపడకుండా వారిని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంల అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావ ు,డిప్యూటీ తాసిల్దార్ భాస్కర మూర్తి,ఎంపిడీఓ విమల, ఏపిఎం లలిత,మహిళాసమాఖ్యలు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన

# కెసిఆర్‌కి నోటీసులు ఇవ్వడం దురదృష్టకరం

**భావోద్వేగ ప్రకటన విడుదల చేసిన ఎంపీ రవిచంద్ర**

**తొలి సమయం వరంగల్ మే 21**



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక 10ఏండ్లు సుపరిపాలన అందించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నరు మహానేత, గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం తీవ్ర బాధాకరమని ప్రజలు అంటున్నరు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే గొప్ప ఎత్తిపోతల పథకం ఇది ఒక్క మేడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు, మొత్తం 3బ్యారేజీలు,15రిజర్వాయర్లు,9 సబ్ స్టేషన్లు, 21పంప్ హౌస్ లు,203కిలోమీటర్ల టన్నెలింగ్ కెనాల్స్,1531కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 530మీటర్ల ఎత్తుకు నీళ్లను ఎత్తిపోసే సిస్టమ్,240టీఏంసీల నీళ్ల వినియోగం. మేడిగడ్డ మొత్తం 85పియర్స్ లో కేవలం మూడంటే మూడు కుంగిపోయినంత మాత్రాన ప్రాజెక్టు పూర్తిగా విఫలమైనట్టు కాదురాజకీయ దురుద్దేశంతో,కక్ష సాధింపు ధోరణితోనే నోటీసులు ఇవ్వడం జరిగింది తెలంగాణలోని బీడు భూము లకు నీళ్లిచ్చి సస్యశ్యామలం చేయాలనే దృఢ సంకల్పంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు చార్మినార్ వద్ద చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం నుంచి దేశం దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారుఇది కాంగ్రెస్ "డైవర్షన్ పాలిటిక్స్"లో భాగమే తప్ప మరొకటి కాదు అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు పన్నినా, అబద్ధాలు ఆడినా, దుష్ప్రచారం చేసినా యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారుకాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది, చేస్తున్నది ప్రజలకిచ్చిన హామీలను ె రవేర్చలేక,వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ నోటీసులు ఇచ్చారు ఈవిధంగా ఎన్ని నోటీసులు ఇచ్చినా,కేసులు బనాయించినా,వేధింపులకు దిగినా,కుట్రలు చేసినా బీఆర్ ఎస్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూనే ఉంటుంది

## పండితాపురంలో రాజీవ్ గాంధీ 36 వ వర్ధంతి వేడుకలు

**చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



**తొలిసమయం, ఇల్లందు.మే, 21.**

భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 36 వ వర్ధంతి వేడుకలు కామేపల్లి మండలం పండితా పురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా పనిచేసిన 1984 నుండి 1989 వరకు దేశంలో అనేక విప్లవాత్మక మైన మార్పులు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానమును మన దేశంలో మొట్టమొదటిగా ప్రవేశపెట్టి ప్రపంచం మొత్తం భారతదేశ%శీ% వైపు చూసే విధంగా చేశారని, ఈనాడు మనం చూస్తున్న డిజిటల్ పేమెంటు, ఫోన్ సౌకర్యం, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, సాఫ్ట్ వేర్ రంగాన్ని ఈ దేశానికి పరిచయం చేసి కొత్త టెక్నాలజీ తో కొత్త ట్రెండ్ ను సృష్టించిన రాజీవ్ గాంధీ శ్రీలంకలో శాంతి ఏర్పాటు చేయడానికి ఆ దేశానికి సంపూర్ణ మద్దతు పలకడం వలన, అలాంటి ఉన్నత వ్యక్తిత్వాన్ని చూసి ఓర్వలేని శ్రీలంక ఎల్ టి టి ఈ తీవ్రవాదులు తమిళనాడులోని పెరంబుదూరులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో 1991 మే 21న మానవ బాంబు ప్రయోగించి అతి దారుణంగా చంపేశారు. రాజీవ్ గాంధీ కుటుంబం ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మల్లి బాబు యాదవ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య మేకల మల్లికార్జునరావు మేకల లక్ష్మీనారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు,బండి ఎల్లయ్య బండి ఉపేందర్, ధరావత్ లాలు ధరావత్ రవి, బాదావత్ బాబురావు, మేకల సాయి, నాగేంద్రబాబు, రాజేష్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## 2013భూ నిర్వాసిత పునరావాస చట్టం ప్రకారం పరిహారం చెల్లించకుంటే

# జేకేఓసీ నీ అడ్డుకుంటాం! సింగరేణి కి హెచ్చరిక

**అఖిల పక్షం**

**తొలిసమయం, ఇల్లందు.మే, 21.**

సింగరేణి ఓసీ మినహా మిగిలిన క్వార్టర్స్,సొంత ఇండ్ల భూమిని రెవెన్యూ కు అప్పగించాలిలిఓసీ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధిని సింగరేణి సంస్థ చేపట్టాలిఈ ప్రాంత యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు సింగరేణి కల్పించాలిజే కే ఓసీ విస్తరణ ప్రాజెక్టు లో వ్యవసాయ భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని, ఓసీ తీసే ప్రాంతం మినహ మిగిలిన సింగరేణి క్వార్టర్స్ సొంత ఇండ్ల భూమిని రెవెన్యూ కు అప్పగించాలి, ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో త్రాగు నీరు,పారిశుధ్యం, రోడ్లు డ్రైనేజీ,ఇందిరమ్మ ఇళ్లు సింగరేణి సంస్థ ద్వారానే చేపట్టాలి. ఓసీ ప్రభావిత ప్రాంతాల యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించాలని కోరుతూ జే కే ఓసీ ప్రభావిత ప్రాంత అఖిలపక్ష నేతలు ఈ రోజు సింగరేణి జీ ఎం కృష్ణయ్య గారికి వినతి పత్రం సమర్పించారు



.ఈసందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ సింగరేణి ఓసీ ప్రభావిత ప్రాంత ప్రజల బాగోగులు చూసుకుంటే ఓసీ పనులు సాగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ అబ్దుల్ నబి, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, వెన్నంపల్లి శ్రీనివాస్ సీపీఐ, కాంగ్రెస్ ఎట్టి హరికృష్ణ, క్లింట్ రోచ్ టిడీపీ, సదరం మహేష్ బీఆర్ఎస్, టీ లాలు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, దనసరి రాజు, మాచర్ల విజయ్, పోతిరెడ్డి సారంగపాణి, బి హర్సింగ్,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# ప్రాణాలు అర్పించినఅర్పించిన 5గురు వీర సైనికులకు నివాళిగా తిరంగా యాత్ర

## జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి




**తొలిసమయం, ఇల్లందు.మే, 21.**
ఈ రోజు ఆపరేషన్ సిందూర్ విజయంలో అసమాన ప్రతిభా పాటవాలు చూపి,పాకిస్తాన్ వెన్నువిరిచి ప్రపంచాన్నే నివ్వెరపరచిన మన జవాన్ లనుఅభినందిస్తూ,ఈఆపరేషన్‌లో ప్రాణాలర్పించిన 5 గురు వీర సైనికులకు నివాళిగా " తిరంగా యాత్ర" నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పాల్గొని ఒకవైపు మన సైనిక శక్తిని,ప్రతిభను ప్రపంచమే కీర్తిస్తుంటే ఇక్కడ కొంతమంది కుహానా నాయకులు, పార్టీలు మన సైనిక శక్తిని అవమానిస్తూ మాట్లాడుతున్నారని,ప్రపంచం గుర్తించినా, స్వయంగా శత్రుదేశ అధ్యక్షుడే మేం చాలా నష్టపోయాం అని చెప్పినా శత్రుదేశ అధికార ప్రతినిధుల లాగ దిగజారి మాట్లాడుతున్న పార్టీలకు, నాయకులకు ప్రజాక్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారని ముమ్ముందు కూడా ఇలాగే ప్రజలు సైనిక జవాన్ లకు తోడుగా, అండగా, ంఘీభావంగా ఉండాలని కోరుతూ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ మండల అధ్యక్ష కార్యదర్శులు ,పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి,ఉపాధ్యక్షులు శివకుమార్ ఖండేల్ వాల్,ప్రధాన కార్యదర్శి రేవల్ల నాగరాజు,యువ మోర్చ నాయకులు రాహుల్ కొలరియా తదితరులు పాల్గొన్నారు.

# వీరాపురం రామలక్ష్మణ్ రావు కుటుంబాన్ని పరామర్శించిన మల్లు నందిని





**తొలిసమయం, సుజాతనగర్ మే 21 :**
కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ రావు తండ్రి వీరాపురం వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఇటీవల అనారోగ్యంతో మరణించారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క వీరాపురం వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మల్లు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో ప్రాథమిక విద్య ఎంతో కీలకం

## ప్రముఖ కవి, విద్యావేత్త, గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్

**తొలిసమయం మే 21**
విద్యార్థి దశలో ప్రాథమిక విద్య ఎంతో కీలకం అని ప్రముఖ కవి, విద్యావేత్త, గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్ అన్నారు బుధవారం కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా శిబిరం కె. జి. బి. వి. పోలారం లో ప్రముఖ విద్యావేత్త, కవి, గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్తగూడ ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ, గంగారం ఎంఈఓ ఆరోజు రమాదేవిల పర్యవేక్షణలో నిర్వహించి ఈ శిక్షణా శిబిరాన్ని ఉద్దేశించి కాసుల రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలో ప్రాథమిక విద్య ఎంతో కీలకమైనదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఆంగ్లంలో మెలకువలను తెలియజేస్తూ, వాటిని ఎలా బోధించాలో ఉపాధ్యాయులకు వివరించారు. 'లెర్నింగ్ బై డూయింగ్' పద్ధతి ద్వారా విద్యార్థులలో బోధనా సామర్థ్యాలను పెంపొందించాలని ఆయన అన్నారు. విద్య ద్వారా మాత్రమే వ్యక్తి జీవితంలో, సమాజంలో సమూలమైన మార్పు వస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నిస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు గొప్పవాడేనని అన్నారు. ఏం ఈ ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమైందని, ఏ విద్యార్థిపై అశ్రద్ధ వహించినా భవిష్యత్ పై ప్రభావం పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, చంద్రయ్య,కన్నయ్య,



శ్రీనివాస్, ఆర్పీలు బత్తుల శ్రీనివాస్,సువర్ణపాక కృష్ణ, జోగ సంపత్, స్రవంతి, అరుణ, వేణు, సంపత్ రావు, లక్ష్మీ, సౌజన్య, ఆది నారాయణ, రాము, హిమ బిందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న కాసుల రవికుమార్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.

# కాకి క్రూరత్వంపై సస్పెన్షన్ వేటు

## ఓ మంత్రి అనుచరుడి మెప్పు కోసం ఠాణాలో

## థర్డ్ డిగ్రీ ప్రయోగం,దృశ్యాలను వీడియో ద్వారా చూపించి మార్కులు కొట్టేయడం

**"తొలి సమయం డెస్క్ హైదరాబాద్ మే 21:**
వరంగల్ కమిషనరేట్ లో గత కొద్ది కాలంగా వివాదస్పద సీఐగా పేరు మూటగట్టు కున్న మిల్స్ కాలనీ సీఐ వెంకట్ రత్నం అడ్డంగా సస్పెండ్ అయిన సంఘటన విధితమే. అయితే విధి వంచితులు, తెలిసితెలియక తప్పులు చేసి ఠాణాకు వచ్చిన బాధితులకు, కౌన్సిలింగ్ చేసి వారికి కనువిప్పు కలిగించి గాడిలో పెట్టాల్సిన బాధ్యతాయుత పోలీస్ వృత్తి లో ఉన్న సీఐ అందుకు విరుద్ధంగా ప్రవర్తించాడని, అతని గురించి విస్తుపోయే అంశాలు ఒక్కటి వెలుగు చూస్తున్నాయి. తొమ్మిది సంవత్సరాల క్రితం మరణించిన వ్యక్తిపై భువివాదం కేసు నమోదు చేసి సస్పెన్షన్ కు



గురైనట్లు చెబుతున్న ఆ సీఐకి క్యారెక్టర్,నైతికత లేని ఇంకొన్ని పర్వాలు కూడా వెలుగు చూస్తున్నాయి" ఓ మంత్రి అనుచరుడి మెప్పు పొందడం కోసం పోలీస్ స్టేషన్ లో తన హద్దులు దాటి ప్రవర్తిస్తాడు అనే ప్రచారం ఉన్నది. అనుచరుడు చెప్పిన వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఆ దృశ్యాలను వీడియో కాల్ ద్వారా చూపేడుతూ క్రూరత్వానికి పాల్పడేవారని టాక్ నడుస్తోంది. వరంగల్లో హత్యకు గురైన ఓ వైద్యుడి భార్యతో చిల్లరగా అసభ్యంగా ప్రవర్తించినట్లు పోలీస్ శాఖలో ఆసక్తిగా మాట్లాడుకుంటున్నారు. సదరు వైద్యుడి హత్య కేసులో అతని బార్యే ప్రాధాన నిందుతురాలిగా పోలీసులు గుర్తించారు, ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిందని ఆమెను జైలుకు పంపారు, జైలులో ఖైదీగా ఉన్న ఆమెను విచారణ పేరుతో 3రోజులు కస్టడీలోకి తీసుకున్న సీఐ పీఎస్ ఆవరణంలో లోనే లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి కస్టడీ అనంతరం ఆమెను జైలుకు పంపించే సమయంలో ఈ విషయాలు బయటకు పొక్కడంతో వరంగల్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ విచారణ చేపట్టారని, విచారణ లో వెంకట్ రత్నం నీచ నిర్వాకం నిజమైనట్లు తెలుస్తోంది, మొత్తం గా రక్షకుడుగా ఉండాల్సిన కాకిలో నైతికత, క్యారెక్టర్ లేక పోవడమే కాదు క్రూరత్వం కూడా తోడైంది అని అడ్డంగా సస్పెండ్ అయ్యాడు అనే ఆరోపణలు వినపడుతున్నాయిమిల్స్ కాలనీ సీఐ వెంకట్ రత్నం

# టిడబ్ల్యూజేఏ మహాసభను విజయవంతం చేయండి

## టిడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్ పిలుపు!

**తొలిసమయం కొత్తగూడ మే 21**
టిడబ్ల్యూజేఏ ద్వితీయ మహాసభ ను విజయవంతం చేయాలని టిడబ్ల్యూజేఏ




జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ నాయక్ లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బానోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మీడియా అకాడమీ ప్రకటించిన గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రభుత్వ పథకాల్లో గిరిజన జర్నలిస్ట్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ నెల వరంగల్ లోని హరిత హోటల్ లో నిర్వహించే ద్వితీయ మహాసభ కు గిరిజన జర్నలిస్ట్ లు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గంగారాం ఎస్సై రవి కుమార్ కి మహాసభ ఆహ్వాన పత్రిక అందచేశారు. ఈ కార్యక్రమం లో టిడబ్ల్యూజేఏ రాష్ట్ర నాయకులు నరసింహా నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి బోడ రాజు నాయక్, జిల్లా నాయకులు తాటి సుదర్శన్, వాసం వెంకట్, గట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజా మత్తులో ఏజెన్సీ

- బయ్యారం మండలంలో గుప్పుమంటున్న గాంజా వాసన.
- బానిసలై...! పెడదారి పడుతున్న యువత
- కట్టడి చేయలేకపోతున్నాం బాబు అంటూ.
- లబోదిబోమంటున్న యువత తల్లిదండ్రులు



**బయ్యారం మే 21.**
పిల్లలను అతిగారాభవం కంటే, క్రమశిక్షణ ముఖ్యం. అవి లోపిస్తే యువత హద్దు మీరి ప్రవర్తిస్తారు.అతి గారాబం యువత తల్లిదం డ్రుల ప్రాణాల మీదకు కొన్ని కొన్ని సందర్భాల్లో పరిస్థితులు తీసుకొని వస్తుంటాయి. వివరాల్లోకి వెళితే బయ్యారం మండల ంలోని గంధంపల్లి-కొత్తపేట పంచాయతీ పరిధిలో కోటగడ్డ చుట్టుపక్క పరిసర గ్రామాలలో 50 నుండి 100 మంది యువత నిత్యం గాంజా మత్తులో ఉంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఉదయం లేవగానే మత్తుకు బానిస అయిన యువత గాంజాను సేవిస్తూ ఇంటి వద్ద ఉన్న తల్లిదండ్రులను బెదిరిస్తూ,వారి వద్ద నుండి బలవంతంగానైనా,వారిపై దాడి చేస్తూ,డబ్బులు ఇవ్వకుండా ఉంటే బూతు తిడుతు వారి నుండీ డబ్బులను లాగేసుకుంటున్నారు. కొంతమంది గాంజా వ్యాపారులు యువతను ఆకర్షించి మత్తు పదార్థాలకు అలవాటు చేసి వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ ఈ గాంజా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా గంధంపల్లి-కొత్తపేట పరిసర గ్రామాలలో విస్తరిస్తున్నారు.మత్తుకు బానిసలైన యువత దాని నుండి తేరుకోకపో వడంతో తల్లిదండ్రులపై భారం పడుతూన్నట్లు సమాచారం .దీనిని ఎక్కడ బయట పెడితే మా పిల్లల భవిష్యత్తు ఆగమవుతుందో అని కొట్టుమిట్టాడుతూ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక తల్లిదండ్రులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పట్టణ ప్రాంతాల నుండి గంధంపల్లి-కొత్తపేటకు గాంజా సప్లై చేసే కొంత మంది కార్ డైవర్స్ ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు యువత తల్లిదండ్రులు బహిరంగంగానే చర్చించుకోవడం కోసమెరుపు.

**నిఘా వ్యవస్థలపై నీలి నీడలు ..!**
అక్రమ గాంజా వ్యాపారం నిర్వహించే వారిని పసిగట్టి పట్టుకోవలసిన అధికారులే మౌనం వహించడం వల్ల పెద్ద ఎత్తున యువత గాంజా మత్తులో ఉంటున్నట్లు తెలుస్తుంది.గాంజాను ఇతర ప్రాంతాల నుండి రవాణా చేసే వారిని అడపాదడపా పట్టుకున్నట్లు అధికారులు చెబుతున్న అంత పగడ్బందీగా గంజాని అరికట్టలేకపోతున్నట్లు తెలుస్తుంది.నిఘా వ్యవస్థ లోపాల వల్లనే గాంజా అక్రమ వ్యాపారం గంధంపల్లీ- కొత్తపేటలో జోరుగా సాగుతున్నట్లు జనాలు చర్చించుకుంటున్నారు.

**గాంజా మత్తును అరికట్టేందుకు అధికారులు చర్యలు శూన్యం...?**
యువత పెడదారి పట్టకుండా అధికారులు,ప్రభుత్వాలు గంజాయి నివారణకు గ్రామాలలో అవగాహన సదస్సులు,సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా, ఎక్కడ కూడా అవి నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.అబ్కారి,పోలీస్ అధికారులు కేసులు వస్తే,ఎఫ్ ఐ ఆర్ లు చేయడం, కేసులు కట్టడం అంతవరకే తమ పనులు ముగించుకొని కాలం గడుపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.నిత్యం ప్రజా క్షేత్రంలో ఏమి జరుగుతుందో తెలుసుకునే తీరిక లేకుండా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి.గాంజా మత్తు నుండి యువత చిత్తుకాకముందే దీనిపై నిఘా వ్యవస్థను అప్రమత్తం చేసుకొని గాంజా ఎక్కడి నుంచి వస్తుంది,ఎవరు సప్లై చేస్తున్నారు,అనే విషయాలపై ముమ్మర దర్యాప్తు చేసి అరికట్టవలసిన అధికారులు మౌన నిద్రలో జోగుతున్నారు.యువత మత్తులో ఉండటంతో గతంతో పోలిస్తే నేడు అధిక నేరాలు యువతతోనే జరుగుతున్నాయి.దీనితో బాధిత కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతూ విల విలాడుతున్నాయి.